క్లుప్తంగా

రూ.9 కోట్లతో ఇంటింటికీ కుళాయి కనెక్షన్

మాడుగుల: పట్టణంలో జల జీవన్ మిషన్ ద్వారా రూ.9 కోట్లతో ఐదు మంచినీటి పథకాల నిర్మాణంతోపాటు ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయనున్నామని ఎంపీపీ వేమవరపు రామధర్మజ తెలిపారు. మంగళవారం సర్పంచ్ ఎడ్ల కళావతి అధ్యక్షతన సాధారణ గ్రామ సభలో ఆయన మాట్లాడారు. జగనన్న శాశ్వత భూహక్కు పథకం ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మరింత మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నామని పంచాయతీ ఈవో చీపురపల్లి నాయుడు తెలిపారు. ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సచివాలయాల్లోనే విద్యుత్ సేవలు

మాకవరపాలెం: విద్యుత్ సంబంధిత సమస్యలపై సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆ శాఖ ఏఈ బాలకృష్ణ మంగళవారం తెలిపారు. గతంలో కొత్త మీటర్లు, మార్పులు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, అదనపు లోడ్, విద్యుత్ మీటర్లు సక్రమంగా పనిచేయకపోవడం, అధిక బిల్లులు, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, విద్యుత్ స్తంభాల మార్పు వంటి విషయాలపై మీ సేవలో దరఖాస్తులు చేయాల్సి వచ్చేదన్నా రు. ఇకపై ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాల యాల్లోనే వీటిపై దరఖాస్తులు చేయాలని సూచించారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

మాకవరపాలెం: జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఆంధ్రా బ్యాంకు పక్కన బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు క్యాంపు నిర్వాహకుడు శివమనోహర్‌నాయుడు తెలిపారు. విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రి వైద్యులు హాజరవుతారన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేస్తారన్నారు.

ముకుందపురంలో స్వచ్ఛతా హీ సేవా

మాడుగుల రూరల్: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ముకుందపురంలో సర్పంచ్ కర్రి గణేష్ ఆధ్వర్యంలో వీధులను శుభ్రం చేశారు. గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో కలిసి వీధుల్లో చెత్తా చెదారాలు తొలగించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా తుప్పలు, డొంకలను తొలగించారు.

ఇంటి పన్నుల చెల్లింపుతో గ్రామాభివృద్ధి



మాట్లాడుతున్న సర్పంచ్ బూరె బాబూరావు

దేవరాపల్లి: ఇంటిపన్నులను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ బూరె బాబురావు కోరారు. బోయిలకింతాడ గ్రామ సచివాలయంలో ఆయన అధ్యక్షతన సాధారణ గ్రామ సభ జరిగింది. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్తులకు ఈ సందర్భంగా ఆయన వివరించారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. పంచాయతీ సెక్రటరీ జామి అప్పారావు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు స్టీల్ కంచాలు వితరణ

మాడుగుల రూరల్: అవురువాడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఏడు అంగన్‌వాడీ కేంద్రాలకు స్టీలు కంచాలు, గ్లాసులను క్వారీ యజమాని వెంకటేశ్ మంగళవారం సాయంత్రం వితరణ చేశారు. ఆయన తన సొంత నిధులతో వీటిని సమకూర్చారు. మాజీ సర్పంచ్ కోటేశ్వరావు, ఎంపీటీసీ సభ్యుడు చదల కృష్ణదొర, వార్డు సభ్యులు పంపిణీ చేశారు. గ్రామ కార్యదర్శి ఎస్.సింహాచలం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

నేడు మాడుగులలో జగనన్నకు చెబుదాం

మాడుగుల: స్థానిక టీటీడీ కళ్యాణ మండపం వద్ద బుధవారం ఉదయం 10 గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, కలెక్టర్ రవి పట్టాన్ శెట్టితోపాటు, జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరు కానున్నారన్నారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందజేసి పరిష్కరించుకోవాలన్నారు.



పౌష్టికాహార స్టాళ్లను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



బుచ్చెయ్యపేట: వైద్య శిబిరంలో రోగులకు అందించే మందుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న విప్ ధర్మశ్రీ



రావికమతం: కార్యక్రమానికి హాజరైన పెద్ద సంఖ్యలో ప్రజలు



రావికమతం: రోగి వివరాలడిగి తెలుసుకుంటున్న ఎముకల వైద్యనిపుణుడు మోహన్

ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యం

- పల్లెల్లోనే కార్పొరేట్ వైద్య సేవలు
- 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో

డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

దేవరాపల్లి/కె.కోటపాడు: పేదల ఇంటి ముంగిటే పైసా ఖర్చు లేకుండా వైద్య సేవలందిస్తున్న ఘనత రాష్ట్ర చరిత్రలో సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మంగళవారం దేవరాపల్లి మండలం కాశీపురం, కె.కోటపాడు మండలం గవరపాలెం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మందులు, బీపీ, సుగర్, రక్త పరీక్షల శిబిరాలతోపాటు టోకెన్ జారీ శిబిరాలను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం రోగులకు కేస్ సీట్ తోపాటు మందులను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటి తలుపు తట్టి వైద్య సేవలందిస్తూ సీఎం జగన్ వైద్య రంగంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారన్నారు. పైసా ఖర్చు లేకుండా స్పెషలిస్టు వైద్యులతో వైద్య సేవలు, 105 రకాల మందులు, ఏడు రకాల ల్యాబ్ పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నారన్నారు. ఇక్కడ వైద్య సేవలు పొందిన వారికి అవసరమైతే పెద్దాస్పత్రులకు లేదా ఆరోగ్యశ్రీలో కార్పొరేట్ ఆస్పత్రులకు తరలించి ఉచితంగా వైద్య సేవలందిస్తారన్నారు. కాశీపురంలో ఆర్థోపెడిక్ వైద్య నిపుణుడు భవానీ ప్రసాద్, చిన్న పిల్లల వైద్య నిపుణుడు వంశీ, జనరల్ డాక్టర్లు ఎస్. లలిత, బి. హారిక 303 మందిని పరీక్షించి మందులు అందజేశారు. 159 మందికి ల్యాబ్ పరీక్షలు చేశారు. గవరపాలెంలో అప్తాలమిస్టు, ఆర్థోపెడిక్, గైనిక్, జనరల్ వైద్యాధికారులు 255 మందికి 14 రకాల ల్యాబ్ పరీక్షలు చేసి, 172 రకాల మందులను అందించారని లంకవానిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి శైలజ తెలిపారు. ప్రత్యేక వైద్యాధికారులు విద్యాసాగర్, వైదేహి, సాయికిరణ్, సుబ్రహ్మణ్యం, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ కర్రి సత్యం, ఈర్లె అనురాధ, మండల ప్రత్యేకాధికారులు నాగలక్ష్మి, వి.రవీంద్రనాథ్, తహసీల్దార్ జె.రమేష్‌బాబు, ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, ఎంఈవోలు బి. పడాల్ దాస్, వి. ఉషారాణి, ఈవోపీఆర్డీ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి దాసరి గోపి, డీసీసీబీ డైరెక్టర్ చల్లా సత్యనారాయణమూర్తి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండలాధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, సర్పంచ్ తోట భవాని, కనకరాజు, ఎంపీటీసీలు వంటాకు పైడితల్లమ్మ, చీపురపల్లి అచ్చిబాబు, వేచలపు దొరబాబు, ఏటుకూరి రాజేష్, గొర్లె సూర్యనారాయణ, ఉప సర్పంచ్ సిమ్మ అంకుల్, దాసరి మంగునాయుడు, చలుమూరి చంద్రమోహన్, అక్కునాయుడు, మాజీ సర్పంచ్ నెక్కల పెంటయ్య, బండారు ముత్యాలనాయుడు, భూమిరెడ్డి అప్పారావు, లెక్కల మల్లేష్, వంటాకు అప్పాజీ, లెక్కల దేముడునాయుడు పాల్గొన్నారు.

రావికమతం: పల్లెల్లోనే అందరికీ కార్పొరేట్ వైద్య సేవలందించాలన్న ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లను నిర్వహిస్తున్నారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. మంగళవారం తోటకూరపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించారు. పల్లెవాసులు ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా దూరప్రాంతాలకు వెళ్లి వ్యయప్రయాసలు పడుతున్న దృష్ట్యా గ్రామాలకే స్పెషలిస్ట్ వైద్యులను, సిబ్బందిని బృందంగా పంపి ఏడు రకాల పరీక్షలతోపాటు ఉచితంగా మందులు అందిస్తున్నారన్నారు. ఇలాంటి ప్రజాసేవ కలిగిన ముఖ్యమంత్రిని మళ్లీ మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శిబిరంలో 364 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి కిరణ్, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు పర్యవేక్షించారు. సీనియర్ నాయకుడు చొక్కాకుల వెంకట్రావు, ఎంపీపీ పైల రాజు, పార్టీ మండలాధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, మండల నాయకుడు రుత్తల బాపునాయుడు, రాజేష్‌నాయుడు పాల్గొన్నారు.

కుసుర్లపూడిలో..

రోలుగుంట: ఎంపీడీవో కె.ప్రభాకర్రావు ఆధ్వర్యంలో కుసుర్లపూడి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఐదుగురు వైద్యులు 300 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు చేశారు. ఈ శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో వీరజ్యోతి పర్యవేక్షించారు. ఐసీడీఎస్, ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పోతల లక్ష్మీరమణమ్మ, సర్పంచ్ మడ్డు అప్పలనాయుడు సందర్శించారు. ఓపీ కేంద్రాల వద్ద రోగుల తోపులాట లేకుండా మహిళా సంరక్షణ కార్యదర్శులు చర్యలు తీసుకున్నారు. సీనియర్ నాయకుడు చొక్కాకుల వెంకటరావు, మండల కన్వీనర్ల అధ్యక్షుడు గొర్లె రామన్, పార్టీ సీనియర్ నాయకుడు పోతల లక్ష్మీశ్రీనివాస్, హరిబాబు పాల్గొన్నారు.



సేంద్రియ విధానంలో తయారైన కషాయాలతోపాటు కూరగాయల ప్రదర్శన

మల్లాంలో..

బుచ్చెయ్యపేట/చోడవరం: బుచ్చెయ్యపేట మండలం మల్లాం, చోడవరం మండలం గౌరీపట్నంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో సీఎం జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో ఉంచారన్నారు. ఆరోగ్యంలోనూ అగ్రస్థానంలో ఉంచాలని జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రతి సచివాలయంలో ఏర్పాటు చేశారన్నారు. సర్పంచ్ బర్ల శివ, గ్రామస్తులు పాఠశాలను హైస్కూల్ స్థాయికి పెంచాలని కోరగా విప్ ధర్మశ్రీ సానుకూలంగా స్పందించారు. మల్లాంలో వైద్యులు సంధ్యారాణి, వెంకటకృష్ణ, విజయలక్ష్మి 265 మంది రోగులను పరీక్షించారు. వీరిలో 43 మందికి తీవ్ర అనారోగం ఉన్నట్లు గుర్తించి ప్రైవేటు ఆస్పత్రిలో సేవలకు ఎంపిక చేశారు. గౌరీపట్నంలో 340మందిని పరీక్షించారు. డీపీవో శిరీషారాణి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు చొక్కాకుల వెంకటరావు, వైఎస్సార్‌సీపీ వైద్యుల విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బండారు సత్యనారాయణ, జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీలు దాకవరపు నాగేశ్వరిదేవి, గాడి కాసు, పార్టీ మండలాధ్యక్షులు కె. అప్పలనాయుడు, దొడ్డి వెంకట్రావు, తహసీల్దార్లు వెంకటేశ్వరరావు, తిరుమలబాబు, ఎంపీడీవోలు సువర్ణరాజు, శ్యామ్‌సుందర్, కార్యదర్శి డాక్టర్ దేవరపల్లి రవి, సర్పంచ్ కోన చంద్రరావు, ఎంపీటీసీ మంగ జగన్నాథరావు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, సర్పంచ్‌లు ఉగ్గిన నాగ బాబు, శిరుచోళ్ల గణపతినాయుడు, మూడెడ్ల శంకరరావు, మాజీ సర్పంచ్ గొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.



జాలంపల్లిలో వెద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

మాడుగుల: జాలంపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 285 మందిని వైద్యాధికారులు కె.ఎం.నాయుడు, కె. లీలాప్రసాద్, ఎ.వి. రాజుకుమార్, హేమబిందు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఏపీసీఎన్ఎఫ్ స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలతోపాటు వినియోగించే కషాయాలు ప్రదర్శించారు. జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, సర్పంచ్ దారా మల్లేశ్వరి, ఉప సర్పంచ్ బొర లక్ష్మి, ఎంపీడీవో మీనాకుమారి, తహసీల్దార్ పీవీరత్నం, నాయకులు బోర చిన్న, చిన్ని పాల్గొన్నారు.

గొలుగొండ: పాకలపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు ప్రారంభించారు. 319 మంది రోగులను వైద్యులు శ్యామ్ కుమార్, మధుసూదన్ పరీక్షించారు. పార్టీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి, సర్పంచ్ రాజాన పద్మ పాల్గొన్నారు.



బుచ్చెయ్యపేట: మల్లాం శిబిరంలో చిన్నారికి వైద్య సేవలందిస్తున్న వైద్యురాలు సంధ్యారాణి



గొలుగొండ: పాకలపాడులో వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం



నాతవరం: మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసనాయుడు

నాతవరం: ఎం.బెన్నవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తహసీల్దార్ ఎస్.ఎస్.వి. శ్రీనివాసనాయుడు ప్రారంభించారు. ఈ శిబిరంలో 328 మంది రోగులను వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ మార్తి నాగమణి, ఎంపీటీసీ తమరాన లోవకృష్ణ, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు శిరుసుపల్లి నర్సింగరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో నేతల ప్రశాంతి, వైద్యాధికారులు రాజేష్‌నాయుడు, ప్రసన్న, చంద్రశేఖర్, ఎంఈవో కామిరెడ్డి వరహాలబాబు, ఐసీడీఎస్ పీవో శ్రీగౌరీ పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: చీడికాడ మండలం కోనాంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. 350 మందికి వైద్యాధికారి సునీల్‌కుమార్‌తోపాటు మరో ముగ్గురు ప్రత్యేక వైద్యులు పరీక్షించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ కురచా జయమ్మ, వైస్ ఎంపీపీ కిముడు చిన్నమ్మలు, జెడ్పీటీసీ సభ్యురాలు లాలం శారద జానకీరామ్, ఎంపీడీవో జయప్రకాశ్‌రావు, తహసీల్దారు బి.వి.రాణి, సర్పంచ్ చలుగు ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

అధికారిక కార్యక్రమాలపై ప్రొటోకాల్ తప్పనిసరి



మాట్లాడుతున్న ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి

నాతవరం: ప్రభుత్వ పరంగా నిర్వహించే కార్యక్రమాలకు అధికారులు ప్రొటోకాల్ తప్పనిసరిగా పాటించాలని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు సమస్యలపై సభ దృష్టికి తీసుకొచ్చారు. ముందుగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రధాన సమస్యలు సభ దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకొచ్చినప్పుడు శాఖల వారీగా అధికారులు వాటిని పరిష్కరించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, ఎంపీటీసీ చెక్కా ప్రభావతిలకు సమాచారం ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహించారు. ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్తలు పాటించాలని, లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. విద్యుత్, వ్యవసాయం, హౌసింగ్ కాలనీలు, ఆర్అండ్‌బీ, విద్య వైద్యం, రెవెన్యూ, తాగునీటి సమస్యలపై సభ్యులు అడిగిన వాటిపై శాఖల వారీగా అధికారులు సమాధానం ఇచ్చారు. గత సమావేశంలో చర్చించిన సమస్యలపై పరిష్కరించినవి వివరించారు. అధికారుల తీరుపై జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు చెక్కా ప్రభావతి, తమరాన సత్యనారాయణ, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అబ్దుల్ రజాక్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎంపీడీవో హనుమంతరావు పని తీరు మార్చుకోవాలన్నారు. ఎంపీపీ కల్పించుకుని వివాదం జటిలం కాకుండా చేశారు. వైస్ ఎంపీపీలు పైల సునీల్, మైనం శ్రీనాగగోపి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు శిరుసుపల్లి నర్సింగరావు పాల్గొన్నారు.

ప్రజల్లోకి సంక్షేమం, అభివృద్ధి



మాట్లాడుతున్న సర్పంచ్ జామి రమణబాబు

మాడుగుల రూరల్: సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పని చేయాలని సర్పంచ్ జామి రమణబాబు అన్నారు. కె.జె.పురం -2వ సచివాలయం వద్ద మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. పంచాయతీ కార్యదర్శి పెంకి శివ పూర్తిస్థాయి నివేదికను చదివి వినిపించారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కాళ్ల రాము, నాయకులు ఆదారి కన్నారావు, కాళ్ల అప్పలనాయుడు, మళ్ల కన్నబాబు, ఎం.వి.సత్యనారాయణ, భీశెట్టి జగ్గప్పారావు, పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పరిశుభ్రతతో ప్రజారోగ్యం

చోడవరం: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎంపీడీవో డి. శ్యామ్‌సుందర్ తెలిపారు. సర్పంచ్ శిరుచోళ్ల భవానీ గణపతినాయుడు మంగళవారం లక్ష్మీపురంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో అనేక అంశాలపై చర్చించారు. ప్రధానంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు అభివృద్ధికి అవసరమైన చర్యలపై పలు తీర్మానాలు చేశారు. సీసీరోడ్ల ఏర్పాటుతోపాటు డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగుపర్చాలని నిర్ణయించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు మినరల్ వాటర్ యూనిట్లు, ప్రజలకు తడి,పొడి చెత్త వినియోగం కోసం ప్లాస్టిక్ టబ్బులు పంపిణీ చేశారు. ఎంపీపీ గాడి కాసు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, ఎంపీటీసీలు వీరన్న, షేక్ రహమాన్, స్కూల్ కమిటీ చైర్మన్లు రామారావు పాల్గొన్నారు.



టబ్బులు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఘనంగా నల్లకొండమ్మ తల్లి పండగ

నాతవరం: తాండవ, నాతవరం గ్రామాల్లో నల్లకొండమ్మ తల్లి పండగ మంగళవారం ఘనంగా జరిగింది. తాండవ రిజర్వాయరు గట్టు దిగువన అమ్మవారిని దర్శించుకోవడానికి ఉమ్మడి విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. నాతవరంలో అమ్మవారిని రాష్ట్ర సృజనాత్మకత సాంస్కృతిక క్రియేటీవ్ హెడ్ ఎల్. జోగినాయుడు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు దర్శించుకున్నారు. తాండవలో అమ్మవారిని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు దర్శించుకున్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న జోగినాయుడు

గురువులకు జిల్లా ఉత్తమ పురస్కారాలు



సన్మానం అందుకుంటున్న నాగజ్యోతి



మహేశ్వరరావును సన్మానిస్తున్న ఈడ నిర్వాహకులు

రావికమతం: ఉత్తమ బోధనతోపాటు మరో పక్క సేవా కార్యక్రమాలు, క్రీడల్లో రాణిస్తున్న మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు గౌరవం దక్కింది. గుంటూరుకు చెందిన స్పందన ఈడ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ ఈడ శామ్యూల్, ఇతర ప్రముఖులు సన్మానించి గురు స్పందన పురస్కారం ప్రదానం చేశారు. మంగళవారం విశాఖ ఆంధ్రా యూనివర్సిటీలో టీచర్స్ రిలేషన్‌షిప్ ఇన్ ఎడ్యుకేషన్ ఫర్ నేషన్ డెవలప్‌మెంట్(ట్రెండ్) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. రావికమతం హైస్కూల్ ఉపాధ్యాయుడు డాక్టర్ మహేశ్వరరావు విద్యా బోధనతోపాటు బలవన్మరణాలు లేని సమాజం కోసం ప్రయత్నిస్తున్నారు. కొత్తకోటకు చెందిన ఉపాధ్యాయిని పి.వి.ఎం. నాగజ్యోతి ఉత్తమ బోధనతోపాటు క్రీడాకారిణిగా జాతీయ స్థాయిలో రాణిస్తూ విద్యార్థులను సైతం ఆ స్థాయికి తెస్తూ వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. వీరిని స్పందన ఈడ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఎంపిక చేసింది.

వరసిద్ధి వినాయకుడికి విశేష పూజలు



హోమం చేస్తున్న అర్చకులు

రావికమతం: టి.అర్జాపురంలో మంగళవారం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో స్వామివారికి పంచామృతాలు, పండ్ల రసాలతో ప్రత్యేక అభిషేకం, పూజలు, హోమం నిర్వహించారు. సంకష్టహర చతుర్థి సందర్భంగా పలువురి దంపతులతో అర్చకుడు లక్ష్మణరావు దూర్వాయుగ్మార్చన, ప్రత్యేక పుష్పార్చన, విశేష సుగంధ ద్రవ్యాలతో లక్ష్మీగణపతి హోమం కార్యక్రమాలు చేశారు.

భూ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

నర్సీపట్నం: ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు వెలుగుల అర్జున్‌రావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ పేదలకు ఆహారభద్రత, సామాజిక గౌరవం, గ్రామీణ కష్టజీవులకు భూ పంపిణీ చేయాలని, అందుకు కోనేరు రంగారావు భూకమిటీ సిఫార్సులను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కార్పొరేట్లు, నయా జమీందార్లు, రియల్టర్లు వ్యవసాయ భూములు కబ్జా చేసి స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటున్నారన్నారు. 50 ఏళ్లు నిండిన గ్రామీణ రైతులకు రూ.5 వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు లోకవరపు అప్పలనాయుడు, ఉపాధ్యక్షుడు ఎర్రిపిల్లి రమణమ్మ, సహాయ కార్యదర్శి నల్లబెల్లి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంఘం జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి నూకినాయుడు

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సత్కారం



రాంబాబు మాస్టారును సత్కరిస్తున్న డిప్యూటీ సీఎం

దేవరాపల్లి: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొట్టాన రాంబాబును డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఘనంగా సత్కరించారు. కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఆయన్ను శాలువాతో సత్కరించి అభినందించారు. హెచ్‌ఎం పి.బి.టి. సుందరి, ఎంపీటీసీ వంటాకు పైడితల్లమ్మ, దాసరి మంగునాయుడు, చలుమూరి చంద్రమోహన్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ దాసరి సూర్యనారాయణ, అక్కునాయుడు పాల్గొన్నారు.

సీఐటీయూ నాయకుల నిరసన

నర్సీపట్నం: లఖింపూర్ ఖేరి రైతాంగ ప్రదర్శనలో కాన్వాయ్ వాహనాలతో నలుగురు రైతులను చంపేసిన కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రాను పదవి నుంచి తొలగించాలని సీఐటీయూ డివిజన్ నాయకుడు ఈరెల్లి చిరంజీవి డిమాండ్ చేశారు. లఖింపూర్ ఖేరి సంఘటనను ఖండిస్తూ మంగళవారం సీఐటీయూ నాయకులు నిరసన చేపట్టారు. కేంద్రం హోంశాఖ సహాయ మంత్రితోపాటు అతని కుమారుడు అశీష్ మిశ్రాలను కఠినంగా శిక్షించాలన్నారు.

పౌష్టికాహారాన్ని సంక్రమంగా అందించండి



స్టాల్‌ను పరిశీలిస్తున్న డీపీవో శిరీషారాణి

బుచ్చెయ్యపేట: పౌష్టికాహారాన్ని పిల్లలకు, మహిళలకు పూర్తిస్థాయిలో అందించాలని డీపీవో శిరీషారాణి తెలిపారు. మంగళవారం మల్లాంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను ఆమె పరిశీలించారు. వైద్య శిబిరానికి వస్తున్న రోగులకు పలు రకాల పప్పు దినుసులు, కూరగాయల్లో ఎటువంటి పోషకాలుంటాయో అవగాహన కల్పించాలన్నారు. పోషకాహారం తినడం వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించాలన్నారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు ఏయే ఆహార పదార్థాలు తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారో అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, ఎంపీడీవో సువర్ణరాజు, పార్టీ మండలాధ్యక్షుడు కె. అప్పలనాయుడు, సర్పంచ్ బర్ల శివ పాల్గొన్నారు.